# మరోసారి మానవత్వం చాటుకున్న అల్లెసాయి

## 48వ డివిజన్‌లో వీధిలైట్ల వద్ద సొంత డబ్బులతో మరమ్మతులు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో ఇప్పటికే వివిధ రకాల సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటున్న కాంగ్రెస్ నాయకులు అల్లె సాయికిరణ్ తాజాగా మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేశారు. ముఖ్యంగా బతుకమ్మ, ముగ్గులపోటీలు, ఇటీవల ఇఫ్తార్ విందు తదితర భారీ కార్యక్రమాలు నిర్వహించి వందలాది మంది డివిజన్ ప్రజలను ఐక్యం చేస్తూ ముందుకెళుతున్న అల్లె సాయికిరణ్ తాజాగా మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా ప్రజల మనసుల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. గతంలో డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో బోర్లు రిపేర్లకు వచ్చి ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిన తరుణంలో తానే స్వయంగా స్పందించి ప్రజలకు తాగునీటి ఇబ్బందిని తొలగించేందుకు గాను రిపేర్లు చేయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 48వ డివిజన్ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అల్లెసాయికిరణ్ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలతో ముందుకెళుతున్నాడు. ఈ సందర్భంగా ఆయన కెరటం న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ



దూసుకు పోతోందన్నారు. ఈ క్రమంలోనే, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో మరియు వారి తనయులు తుమ్మల యుగేందర్ ప్రత్యేక ఆదేశాల మేరకు మన 48వ డివిజన్ పద్మావతి నగర్ రెండో లైన్‌లో నెలకొన్న చీకటి సమస్యను పరిష్కరించడం జరిగింది. ప్రజల విజ్ఞప్తిని తక్షణమే పరిగణనలోకి తీసుకుని, అక్కడ నూతనంగా మూడు వీధిలైట్ల స్తంభాలను ఏర్పాటు చేయడం శుభపరిణామం. ఈ పనులను క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తి చేయించడం జరిగింది. ముమ్ముందు కూడా డివిజన్ వ్యాప్తంగా ఉన్న మరిన్ని సమస్యలను పరిష్కరించి, మన ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తామని తెలియ జేస్తున్నాపపి ప్రజా సేవలో ఎల్లప్పుడూ.. అల్లే సాయికిరణ్ 48వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు సేవ చెయ్యడమే తన లక్ష్యమన్నారు. ప్రజల కోసం ఎంత చేసినా తక్కువేనని అన్నారు. 48వ డివిజన్ ప్రజల సంతోషమే తన సంతోషమన్నారు.